# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

REACHING NATIONS

India's National Spiritual Newspaper

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXX | YEAR OF OUR LORD JESUS CHRIST, 2025 JUNE | No. 07


## THE HOLY BIBLE

**Please memorize this portion**

కీర్తనలు 27:1-6

1. యెహోవా నాకు వెలుగును రక్షణయునైయున్నాడు, నేను ఎవరికి భయపడుదును యెహోవా నా ప్రాణదుర్గము, ఎవరికి వెరతును.
2. నా శరీరమాంసము తినుటకై దుష్టులు నా మీదికి వచ్చినప్పుడు నన్ను బాధించు శత్రువులు నా మీదికి వచ్చినప్పుడు వారు తొట్రిల్లికూలిరి.
3. నాతో యుద్ధము చేయుటకు దండు దిగినను నా హృదయము భయపడదు నా మీదికి యుద్ధము రేగినను దీనిలో నేను ధైర్యము విడువకుందును.
4. యెహోవా యొద్ద ఒక్క వరము అడిగితిని దానిని నేను వెదకుచున్నాను. యెహోవా ప్రసన్నతను చూచుటకును ఆయన ఆలయములో ధ్యానించుటకు నా జీవితకాలమంతయు నేను యెహోవా మందిరములో నివసింపగోరుచున్నాను.
5. ఆపత్కాలమున ఆయన తన పర్ణశాలలో నన్ను దాచును తన గుడారపు మాటున నన్ను దాచును ఆశ్రయదుర్గముమీద ఆయన నన్ను ఎక్కించును.
6. ఇప్పుడు నన్ను చుట్టుకొనియున్న నా శత్రువులకంటె ఎత్తుగా నా తల యెత్తబడును. ఆయన గుడారములో నేను ఉత్సాహధ్వని చేయుచు బలులు అర్పించెదను. నేను పాడెదను, యెహోవానుగురించి స్తుతిగానము చేసెదను.

## మీరు మీ పిల్లలకు వారసత్వమును విడిచి వెళ్ళుచున్నారా

రెవరెండ్. ఏంజెలిన్ సెల్వకుమారి

**ARE YOU LEAVING A LEGACY TO YOUR CHILDREN?**



మా ప్రియులైన ప్రతిధ్వనించు పిలుపు కుటుంబ సభ్యులకు మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు నామములో శుభములు తెలియజేయుచున్నాము.

2025వ సంవత్సరములో దాదాపు ఇప్పటికే 6 నెలలు పూర్తి చేసుకున్నాము అని విశ్వసించుటకు చాలా కష్టముగా ఉన్నది. సంవత్సరము ఇప్పుడే ప్రారంభమైనట్లుగా ఉన్నది అయినప్పటికి మనము సంవత్సరములోని రెండవ భాగములోనికి ప్రవేశించబోవుచున్నాము. ఇది నా మనస్సునకు హబక్కూకు 3:2వ వచనమును గుర్తునకు తీసుకొనివస్తుంది ....సంవత్సరములు జరుగుచుండగా నీ కార్యమును నూతనపరచుము... ప్రభువు మిమ్మును, మీ కుటుంబమును, మీ పరిచర్యను, మీ వ్యాపారమును, వృత్తిని లేక చదువులను ఈ మిగిలిన సంవత్సరములో తన దయ మరియు కృపతో నూతనపరచాలని నేను ప్రార్థన చేయుదును.

లూకా 15వ అధ్యాయము బాగా తెలిసిన వాక్యభాగము. గత నెల, నేను తప్పి పోయిన గొర్రెను గురించిన ఉపమానమును వ్రాశాను-99 గొర్రెలను విడచి దానిని వెదకుట కొరకు వెళ్ళాడు. అధ్యాయమంతటిని క్లుప్తముగా ఈ విధముగా చెప్పవచ్చును 99:9:1-99 గొర్రెలు మిగిలినవి, 9 వెండి నాణెములు పోగొట్టుకొనబడనివి మరియు 1 కుమారుడు తన తండ్రి ప్రేమను అర్థముచేసికొనక తన తండ్రి ఇంటిని విడిచిపెట్టిన వాడు.

తరువాయి భాగము 3వ పేజిలో




**ప్రతిధ్వనించు పిలుపు**

**క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!**

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశము !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

★ Please Subscribe and Share ★

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## *from your dearly beloved brother...*



REACHING NATIONS



**మా మిషన్ విధానము**

**ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.**


HON. EDITOR-IN-CHIEF

Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.

EX MANAGING EDITOR

Pastor Alex Samson Sam, B.Th., M.Div.

GENERAL MANAGER

Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.

ADMINISTRATION

Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)

EDITORIAL BOARD

Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
Rev. Dr. William Robert, Ph.D., DD, D.Lit.



EDITOR, PUBLISHER & PRINTER

Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858
95661 31858

E.MAIL

sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

WEBSITES

www.echoofhiscall.org
www.stpaulsmatriculation.org

YOUTUBE CHANNEL

Echo of His Call


భూమ్యాకాశములను సృజించిన యెహోవా నామము
వలననే మనకు సహాయము కలుగుచునది - కీర్తన 124:8

క్రీస్తు నందు ప్రియులారా,

కృప, సమాధానము, మరియు సమస్త మేలులు మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు నామములో మీకు కలుగునుగాక.

మేము దయాళుడు మరియు నమ్మదగిన దేవుడిని సేవించుచున్నాము, మరియు ఆయన మమ్ములను నడిపించుచున్న మార్గమును బట్టి నిరంతరము ఆయనకు మేము కృతజ్ఞులమైయున్నాము. మాతో కలసి సవాళ్ళు మరియు కష్ట సమయాలలో కూడ నమ్మకముగా ప్రయాణము చేయు సమర్పణ కలిగిన మా జతపనివారు మరియు భాగస్వాములను బట్టి మేము హృదయపూర్వకముగా ప్రభువునకు కృతజతలు మరియు స్తుతిని చెల్లించుచున్నాము. మీ నిరంతర ప్రార్థనలు ఎంతగానో మెచ్చుకొనబడ్డాయి.

ఏప్రిల్ మరియు మే నెలలలో అనేక ప్రదేశములలో పిల్లల కొరకు నిర్వహించిన మా విరామ బైబిల్ పాఠశాలమీద కుమ్మరించిన విస్తారమైన ఆశీర్వాదములను బట్టి మేము దేవునికి స్తుతులు చెల్లించుచున్నాము. ఈ ప్రాజెక్టును గొప్ప విజయవంతము చేయుటలో అలసిపోకుండ ప్రయాసపడిన క్రీస్తు నందు సహోదర మరియు



*Vacation Bible School in Santhoshpuram*

సహోదరీమణులకు, జతపనివారికి మేము హృదయపూర్వకముగా కృతజ్ఞునులమైయున్నాము. ప్రభువు అత్యధిక-ముగా మీ ప్రార్థనలకు, కానుకలకు మరియు అర్పణలకు బహుమానమును అనుగ్రహించునుగాక. మేము మీ కొరకు మరియు మీ కుటుంబములకొరకు ఆసక్తితో ప్రార్థనలను చేయుచున్నాము.



*The Faculty Meeting of Nehemiah Bible Colleges.*

2025-2026వ అకాడమిక్ సంవత్సరమునకుగాను చేయవలసిన ప్రణాళికను గురించి ప్రార్థనపూర్వకముగా చర్చించుటకు నెహెమ్యా బైబిల్ కళాశాలల ఉద్యోగుల మీటింగ్ ఏప్రిల్ 21, 2025న నిర్వహించబడినది.

దేవుని కృపచేత మా నెహెమ్యా బైబిల్ కళాశాలలు మరియు సెయింట్ పాల్స్ పాఠశాలలయందు తరగతులు ప్రారంభమయ్యాయి. ప్రిన్సిపాల్, టీచింగ్ సిబ్బంది, నాన్ టీచింగ్ సిబ్బంది కొరకు మీరు ప్రార్థించ వలసినదిగా మేము కోరుకొనుచున్నాము, అంతేకాకుండ అకాడమిక్ పరిచర్యలో పాలుపంపులు పొందే వారందరికొరకు ప్రార్థించ వలసినదిగా కోరుకొనుచున్నాము.

క్రీస్తు మిషన్ యందు జతపనిపనివారిగా, మా అని ప్రయాసములలో దేవుని కృపను సమృద్ధిగా పొందుకొనులాగున మీ నిరంతర ప్రార్థనలను మేము కోరుకొను-చున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు టీమ్

E.mail : sam@echoofhiscall.org


**అత్యవసరముగా కావలసినది**

సెయింట్ పాల్ మెట్రిక్యులేషన్ పాఠశాల కొరకు

ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు కావాలి

ప్రతిధ్వనించు పిలుపు సంస్థ

విజయనగరమ్, మేడవాక్కమ్, చెన్నై-100.

మేము చక్కని అర్హతకలిగిన, అనుభవము కలిగిన, కష్టపడి పనిచేసే మరియు మిషన్‌మీద మనస్సు ఉండే క్రైస్తవుల కొరకు ఎదురు-చూచుచున్నాము. బయోడేటాతో ధరఖాస్తు క్రింది చిరునామాకు చేయుము

E.mail: sam@echoofhiscall.org

వాట్సాప్: (+91) 98412 71858





## అత్యంత ప్రాముఖ్యమైన గమనిక!

భవిష్యత్తులో ప్రతిధ్వనించు పిలుపు తపాలా పంపకములో అనివార్యమైన అంతరాయములు కలుగవచ్చును. ఎటువంటి అంతరాయము కలుగకుండ ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను నిరంతరము పొందుకొనుటకు మీరు కోరుకున్నట్లయితే, దయచేసి మీ పేరు, చిరునామా, ఈ-మెయిల్ మరియు వాట్సాప్ నంబర్ అను మొదలగువాటిని ఉత్తరము, ఈ- మెయిల్, ఫోన్ కాల్ లేక యస్ యమ్ యస్ లేక వాట్సాప్ వర్తమానము ద్వారా వెంటనే పంపించుము.

మీ సహకారము మీకు చక్కగా సేవచేయడానికి సహాయపడుతుంది!


మా చిరునామా :

ప్రతిధ్వనించు పిలుపు

10, మహమ్మద్ అబ్దుల్లా రెండవ వీధి, చేపాక్, చెన్నై- 600 005, ఇండియా

సెల్: ( + 91) 98412 71858/ 98410 71858 E.mail: sam@echoofhiscall.org


....1వ పేజి తరువాయి భాగము

జూన్ మాసములో భారతదేశమందు తండ్రుల దినోత్సవము జరుపుదురు గనుక, అదే అధ్యాయము-నుండి తండ్రి ప్రేమను గురించి వ్రాయుటకు నేను నడి-పింపబడుచునట్లుగా భావించితిని.



## *Father's love!*

ఈ వర్తమానము ప్రతి ఒక్కరిలో ప్రతిధ్వనిం-చకపోవచ్చును - ప్రత్యేకముగా తండ్రి లేకుండ ఎవరైతే పెరిగారో, లేక తండ్రులు కలిగియున్నప్పటికి, పిల్లల జీవితములలో చక్కని ప్రభావము చూపటములో విఫలత చెందినవారు. ఈ స్థితిలో ఉన్నవారికి నా హృదయ-పూర్వకమైన క్షమాపణలు మరియు కనికరమును తెలియజేస్తున్నాను. తండ్రి బాధ్యతను నెరవేర్చుటకొరకై హద్దులకు మించి ప్రయాసపడిన ఒంటరి తల్లుల యొక్క త్యాగము మరియు అసాధ్యమైన బలమును నేను గుర్తించాలని కూడ కోరుకొనుచున్నాను. ఇది అసాధారణమైన సవాలుతో కూడిన బాధ్యత, తల్లివై ఉండి కూడ తండ్రి బాధ్యతలను నెరవేర్చు మార్గములో మీరు ఉన్నట్లయితే మిమ్ములను మేము ప్రశంసించుచున్నాము.

బాప్తిస్మమిచ్చు యోహాను తండ్రియైన జెకర్యా వలె పిల్లలు కలిగియుండుటకు ఎవరైతే ప్రార్థించుచూ ఇంకను వేచియున్నారో వారిని కూడ నేను ఘనపరచుటకు ఇష్టపడుచున్నాను. మీరు శారీరక పిల్లలను కలిగి-యుండక పోయినప్పటికి, దేవుడు మిమ్ములను అనేకమంది ఆత్మసంబంధమైన పిల్లలను కలిగి వారిని పెంచి, పోషించి నడిపించు విధముగా ఆశీర్వదిస్తాడని నేను విశ్వసించుచున్నాను. నిబ్బరము కలిగి ధైర్యము తెచ్చుకొనుము.

నేను ఆరంభముననే దీనినంతటిని పంచుకొనుచున్నాను ఏలయనగా నేను ఒకసారి శక్తివంతమైన ప్రత్యక్షతను ఎదుర్కొన్నాను. తండ్రి ప్రేమను గురించి వాక్యమును బోధించిన తరువాత, ఎంతగానో బాధపడిన మరియు కోపముతో ఉన యౌవన స్త్రీ నన్ను సమీపించినది. తండ్రి ప్రేమను దేవుని ప్రేమతో పోల్చినప్పుడు ఆమె దేవుని ప్రేమను గ్రహించలేక-



పోయినది, ఏలయనగా ఆ యౌవనురాలు భూలోక-సంబంధమైన తండ్రితో బాధకరమైన అనుభవమును కలిగియుండెను. నేను పరలోకపు తండ్రియొక్క ప్రేమను ప్రేమతో ఆమెకు వివరించవలసియుండెను-ఆయన భూలోకసంబంధమైన తండ్రిలాగా కాదు, ఏ విధముగా ఆయన ప్రేమ పరిపూర్ణమైనదో, స్వస్థపరచేదో మరియు షరతులు లేనిదో వివరించాను. అప్పుడు ఆమె దేవుని ప్రేమ నిజముగా ఏమిటో గ్రహించుటకు ప్రారంభించినది.

అవి సంప్రదాయములలో తండ్రి యొక్క పాత్రలోనైన ప్రాముఖ్యతను కలిగియున్నది. అతడు ఎల్లప్పుడు కుటుంబ యజమానిగా పరిగణించబడ్డాడు-తన ఇంటివారిని పోషించుటలో, కఠినమైన నిర్ణయాలు తీసుకొనుటలో, తన పిల్లలను పెంచుటలో బాధ్యతలు అప్పగించబడ్డాయి.

బైబిల్ ఏ విధముగా మాటిమాటికి దేవుడిని తండ్రిగా వివరించుచున్నదో గమనించుట అనేది చాలా మనోహరమైనది. యేసుక్రీస్తు వారే దేవుడిని ఈ సన్నిహిత మార్గములో సంబోధించమని మనకు బోధించాడు..... పరలోకమందున్న మా తండ్రి... మత్తయి 6:9. లేఖనముల వెలుగులో పరిశీలిద్దాము-ప్రత్యేకముగా లూకా 15వ అధ్యాయములో తండ్రిగా ఉండుట అనగా ఏమిటో నిజముగా వివరించబడినది, ఆత్మసంబంధముగా లేక శరీరక సంబంధముగా.

ఈ అధ్యాయము మనకు బాగా తెలిసిన ఉపమానమును వర్ణించినది, అయితే నేను క్లుప్తముగా సారాంశమును తెలియజేస్తాను. ఈ కథ ఇద్దరు కుమారులను కలిగియున్న ధనవంతుడైన తండ్రితో ప్రారంభమైనది. చిన్న కుమారుడు, తన స్వంత కోరికలతో నడిపించబడి, స్వాస్థ్యములో తనకు రావలసిన భాగమును ఇవ్వమని కోరి లోకాశలకొరకై ఇంటిని విడిచిపెట్టాడు. అతడు ధన-సంపదను ఖర్చు చేసిన తరువాత ఒంటరివాడుగా తనను తాను కనుగొన్నాడు, పందులను మేపు స్థితిలోనికి వచ్చి అవి తిను ఆహారముతో తన కడుపు నింపుకొన ఆశపడెను. అతనియొక్క దీనస్థితిలో, తన



*The younger son feeds the pigs*

తండ్రిని జ్ఞాపకము చేసుకుంటాడు ఒక కుమారుడిగా తిరిగి వచ్చుట కాదు గాని ఒక సేవకుడిగా తిరిగివచ్చుట.

అయినప్పటికీ, అతడు తన ఇంటికి తిరిగి వచ్చుచున్నప్పుడు, దూరముగానే అతని తండ్రి అతని చూచి, అతనిని కౌగలించుకొనుటకు పరుగెత్తి, చక్కని వస్త్రములతో అలంకరించి మరియు ఆభరణములతో అలంకరించి, అతడు తిరిగి వచ్చినందుకు ఒక గొప్ప విందును ఉత్సవముగా జరిపాడు.

అంతలోనే, పెద్ద కుమారుడు-ఇంటిలోనే ఉండి నమ్మకముగా తన తండ్రిని సేవించుచున్నవాడు-పట్టించుకోకుండ మరియు పగతో ఉన్నాడు. తన తండ్రి యొక్క లోతైన ప్రేమను గ్రహించుటలో ఇబ్బంది పడుతూ విందులో పాలుపంపులు పొందుటను తిరస్కరించాడు. అతడు శారీరకముగా దగ్గరగా ఉన్నప్పటికీ, ఆత్మ సంబంధముగా తండ్రికి దూరముగా నివసించాడు. వెళ్ళినప్పుడు, చిన్న కుమారుడు తండ్రికి ఎదురు తిరిగినప్పటికీ, తన తండ్రి యొక్క గుణములను తన అంతరంగమున గ్రహించినవాడు. దూరముగా ఉన్నప్పటికీ, అతడు తన ఇంటికి తిరిగి వెళ్లవచ్చును అని విశ్వసించాడు-శిక్షించబడుటకు కాదు, అయితే స్వీకరించబడుటకు.

## దేవుడు మన యొక్క తండ్రిగా

### 1. ప్రేమగల తండ్రి

ఈ ఉపమానము అనేకసార్లు చిన్న కుమారుడిని ప్రాముఖ్యమైన వ్యక్తిగా చూచినప్పటికీ, బదులుగా మనము తండ్రిని ప్రాముఖ్యమైన వ్యక్తిగా చూద్దాము. అతడు మన ప్రేమగల పరలోకపు తండ్రిని సూచించుచున్నాడు - వారు ఏమి చేస్తారు లేక వారు ఎవరు అనే వాటి ఆధారముగా కాకుండ, తాను ఏమై యున్నాడో దానిని బట్టి దేవుడు తన పిల్లలను ప్రేమిస్తాడు

ఆయన ప్రేమ శాశ్వతమైనది, మారనిది మరియు షరతులు లేనిది.

నిర్గమకాండము 4:22నందు ఇశ్రాయేలీయులు ప్రథమసంతానముగా సూచించబడ్డారు. అనేకసార్లు ఆయన నుండి వెనుతిరిగినప్పటికీ, దేవుడు వారిని కాపాడుటకు మరియు అనుగ్రహించుటకు నిరంతరము తన బలమైన చేతులను చాపాడు. తన పిల్లలపట్ల ఆయన ప్రేమ ఎప్పటికిని మారదు.

అదే విధముగా, ఈ కథలో, తండ్రి తన కుమారుడిని అతని వైఫల్యముల విషయమై మందలించలేదు లేక విమర్శించలేదు, అతడు తన చేతులు చాపి స్వాగతించి తిరిగి వచ్చి నందుకు సంతోషముతో విందును చేశాడు. ఆయన గత విషయాలయందు నిలిచియుండలేదు అయితే తిరిగి కలుసుకొనడములో ఆనందించాడు.

అటువంటిది మన పరలోకపు తండ్రి ప్రేమ-కొలువలేనిది, కనికరముగలది, మరియు ఉచితముగా ఇచ్చునది. మన యోగ్యతను ఆధారము చేసుకొని ఆయన మనలను అంగీకరించడు అయితే సమృద్ధియైన ఆయన కృప మరియు కనికరమును బట్టి.



*A Loving Father!*

బైబిల్ మనకు బోధించునదేమనగా,తండ్రులారా, మీ పిల్లలకు కోపము రేపక ప్రభువు యొక్క శిక్షలోను బోధలోను వారిని పెంచుడి (ఎఫెసీయులకు 6:4)

మనలో కొందరు మన పిల్లలతో కఠినముగా లేక దయలేని మాటలతో మాటలాడుటను అంగీకరించుదురు. ఏది ఏమైనా, లేఖనము మనకు తెలియజేయునదేమనగా మనము మన పిల్లలను క్రమశిక్షణలో ఉంచు సమయములో కూడ, మనము వారితో సాత్వీకముగా మరియు ఆలోచన కలిగి మాట్లాడాలి ఈ విధముగా వారికి కోపము పుట్టించకుండ ఉండాలి. దేవుని లాగా ప్రవర్తించు తండ్రులుగా అగుటకు ప్రభువు మనకు సహాయము చేయునుగాక.

తరువాయి భాగము 6వ పేజిలో

GREAT COMMISSION PARTNERS
ECHO OF HIS CALL MINISTRIES SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## జూన్ 19 2025 నుండి 2025 జూలై 18 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✞ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

జూన్ 19. ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను 16 భాషలను సరియైన సమయానికి ప్రచురించటానికి సహాయము చేయు సమర్పణ కలిగిన ఉపసంపాదకులను బట్టి.

జూన్ 20. 1969వ సంవత్సరములో ఆరంభమైనది మొదలుకొని మా మాస-పత్రిక పరిచర్యను తన నమ్మదగిన స్వభావముతో ఆశీర్వదించి-నందుకు.

జూన్ 21. ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలకు సహాయము చేయువారందరిని బట్టి.

జూన్ 22. మహాబలిపురములో మే17, 2025న నిర్వహించిన నెహెమ్యా బైబిల్ కళాశాల యొక్క విద్యార్థుల రిట్రీట్‌ను దేవుడు ఆశీర్వదించి-నందుకు.

జూన్ 23. మా క్షేమమును కోరుకొనువారి ప్రార్థన మరియు ఆర్థిక సహాయ-మును బట్టి

జూన్ 24. మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాలల మరియు సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క 2024-2025వ అకాడమిక్ సంవత్సరమును విజయవంతముగా ముగించుకొన్నందుకు

జూన్ 25. సంవత్సరముల తరబడి ఫలము ఫలించుటకు మా పరిచర్యను బలపరచిన దేవుని కృపను బట్టి

జూన్ 26. సమస్త కీడులనుండి మా సీనియర్ పాస్టర్ మరియు ఆయన కుటుంబమును దేవుడు కాపాడుచున్నందుకు

జూన్ 27. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల మరియు నెహెమ్యా బైబిల్ కళాశాలల 2025-2026వ అకాడమిక్ సంవత్సరము అడ్మిషన్ కార్యక్రమమును ఆశీర్వదించినందుకు

జూన్ 28. మా బైబిల్ కోర్ (బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు) మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సుల యొక్క ఆత్మ సంబంధమైన ప్రభావమును బట్టి

జూన్ 29. యౌవన మరియు కిడ్ కేర్ పరిచర్యల మా గ్లోబల్ విజన్ ప్రత్యేకముగా ప్రతి రాత్రి 10 గంటలకు ప్రపంచ వ్యాప్తముగా యౌవన మరియు పిల్లలకొరకు విజ్ఞాపన చేయుచున్న సమయమున దేవుని హస్తమును బట్టి

జూన్ 30. మా ప్రతిధ్వనించు పిలుపు ఉద్యోగస్థులు మరియు వారి కుటుంబ-ముల యొక్క కాపుదల మరియు అనుగ్రహమును బట్టి

జూలై 01. మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములలో నిర్వహించిన మా విరామ బైబిల్ పాఠశాలలకు వచ్చిన మంచి ఫలితములను బట్టి

జూలై 02. ప్రతిధ్వనించు పిలుపు సంఘ సాధకుల అవార్డు కార్యక్రమము యొక్క సఫలతను బట్టి

జూలై 03. మా బైబిల్ కళాశాల విద్యార్థులందరిమీద దేవుని కాపుదలను బట్టి

## ✞ వీటి కొరకు ప్రార్థించుము.....

జూలై 04. ప్రపంచమంతట ఉన మిషనరీల దైవిక కాపుదలకొరకు

జూలై 05. అన్ని దేశాలలో సమాధానము నిలిచియుండునట్లు

జూలై 06. అట్టడుగున ఉన్న మరియు అణగారిన ప్రజల యొక్క ఆర్థిక అభివృద్ధి కొరకు

జూలై 07. మారుమూల ప్రాంతములలో సువార్త వినని ప్రజలకు సువార్తను అందించుచున్న మిషనరీల క్షేమము మరియు బలము కొరకు.

జూలై 08. ఈ నెలలో మా అక్కఱలన్నిటిని దేవుడు తీర్చునట్లు

జూలై 09. ప్రతి దేశములో దేవునికి భయపడు నాయకత్వము ఉండులాగున

జూలై 10. మా సీనియర్ పాస్టర్, రెవరెండ్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అయన కుటుంబము యొక్క క్షేమము మరియు ఉన్నత స్థితి కొరకు.

జూలై 11. మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాలలు మరియు సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క 2025-2026వ అకాడమిక్ సంవత్సమునకుగాను అర్హత కలిగిన విద్యార్థుల ప్రవేశము పొందునట్లు

జూలై 12. నూతన నెహెమ్యా బైబిల్ కళాశాల విద్యార్థుల తరగతులు జూన్ 02, 2025న ప్రారంభమగుటలో దేవుని నడిపింపుకొరకు

జూలై 13. ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల కొరకు అధిక సమర్పణ కలిగిన పనివారు లేపబడునట్లు

జూలై 14. ప్రపంచవ్యాప్తముగా ఉన్న ఆత్మసంబంధమైన నాయకులకు జ్ఞానము మరియు బలము అనుగ్రహించబడులాగున

జూలై 15. మా ప్రార్థన భాగస్వాములు, సబ్ స్క్రయిబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, గ్రేట్ కమీషన్ భాగస్వాములపై దేవుని కనికరము కొరకు

జూలై 16. మా పరిచర్యయొక్క అన్ని సభలు మరియు సంస్థల కార్యక్రమ-ములన్నిటిని పట్ల దేవుని దయకొరకు.

జూలై 17. ఉగ్రవాదము మరియు హింసనుండి ప్రతి దేశము కాపాడబడునట్లు

జూలై 18. మా కార్యాలయము మరియు ముద్రణాయంత్ర సిబ్బంది యొక్క మంచి ఆరోగ్యము మరియు బలము కొరకు.

4వ పేజి తరువాయి భాగము...

మన మంచి తండ్రి  మనము ఆయనయొద్దకు తిరిగి రావాలని ఎల్లప్పుడు  వేచి చూస్తునాడు . మన పరలోకపు తండ్రి నుండి మనము ఎంతదూరము త్రోవ తప్పి పోయినప్పటికి, చాచిన చేతులతో ప్రేమతో మనలను ఆహ్వానించటానికి ఆయన సిద్ధముగా నిలిచియున్నాడు.

## 2. కాంక్షిస్తున తండ్రి

లూకా సువార్త 15:20నందు, మనము ఈ విధముగా చదువుదుము. వాడింక దూరముగా ఉన్నప్పుడు తండ్రి వానిని చూచి కనికరపడి, పరుగెత్తి  వాని మెడమీదపడి ముద్దు పెట్టు కొనెను. హృదయమును తాకే ఈ సంఘటన నా కొడుకు తిరిగి వస్తాడు  అనే నిరీక్షణతో ప్రతి దినము కాంక్షించుచూ ఎదురుచూచుచున్న తండ్రి హృదయ-మును బయలుపరుస్తుంది.

అదే విధముగా, మన పరలోకపు తండ్రి మనలో ప్రతి ఒక్కరితో కోల్పోయిన సహవాసమును తిరిగి పొందుకోవాలని ఎదురుచూచుచున్నాడు.. దీనినే ఆయన ఆదాము మరియు హవ్వలతో కోరుకున్నాడు-లోతైన, అన్యోన్యమైన సంబంధము-దీనినే ఆయన నేడు మననుండి కోరుకొనుచున్నాడు-కాంక్షించుచు మరియు ఎదురుచూచుచున్నాడు!

మీయందు దయచూపవలెనని యెహోవా ఆలస్యము చేయుచున్నాడు... యెషయా 30:18. ఉపమానములో ఉన తండ్రి వలె ఆయన మీమీద తన కనికరము, కృపను మరియు దయను కుమ్మరించ-వలెనని ఎదురుచూచుచున్నాడు.

మనము తిరిగి ఆయన యొద్దకు వచ్చి-నప్పుడు, ఆయన మనలను ప్రశ్నించడు లేక అవమాన-పరచడు. బదులుగా, ఆయన మనలను కౌగలించు-కొనును మరియు తన మంచితనముతో మనలను ఆశీర్వదించును. మీరు దేవుని నుండి దూరముగా ఉన్నట్లు భావిస్తే ఆయన ప్రేమకు అనర్హులుగా లేక తిరిగి రావటానికి వెనుకాడుచు ఉన్నట్లయితే - దీనిని ఎరుగుము. మీరు ఒక అడుగు దూరములో ఉన్నారు. ఆయన ప్రస్తుతము  మీ కొరకు ఎదురుచూచుచున్నాడు.

## 3. వారసత్వమును విడిచివెళ్ళుట



*The children learn a great deal from his father*

ఇది ప్రాముఖ్యమైన మరియు తండ్రి తనంలో విస్మరించబడిన అంశము. పాత సామెత ఏమిటనగా, తండ్రి  వలెనె కుమారుడు కూడ అనునది చాలా లోతైన సత్యమును కలిగియున్నది. తండ్రులు వారి జన్యువులను మాత్రమే కాదు - వారు శారీరక మరియు ఆత్మ సంబంధమైన గుణములను పిల్లలకు పంచుతారు. అనేకమంది యౌవనులకు, వారి తండ్రి యే వారి మొదటి హీరో. వారు ఆయననుండి గొప్ప వ్యవహారమును నేర్చుకొందురు-ఎలా జీవించాలో అనే కాదు, అయితే ఎలా జీవించకూడదో కూడ.

బాధకరముగా, అనేకసార్లు, ప్రతికూల గుణములు చాలా సుళువుగా వ్యాప్తి చెందుతున్నాయి. అయినప్పటికి, తండ్రులు నిరంతర వారసత్వమును విడిచివెళ్ళుచున్నారు, వారు దానిని గ్రహించిన లేక గ్రహించకపోయిన. వారు వారి పిల్లల ఆత్మ సంబంధమైన జీవితములను రూపు దిద్దుటలో ప్రాముఖ్యమైన పాత్రను పోషించుచున్నారు.

### నిర్గమకాండము 15:2 నందు, మనము ఈ విధముగా చదువుదుము.

యెహోవాయే నా బలము నా గానము ఆయన నాకు రక్షణయు ఆయెను. ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను ఆయన నా పితరుల దేవుడు ఆయన మహిమను స్తుతించెదను.

నా పితరుల దేవుడు అనే వాక్యము ప్రతిధ్వనించునదేమనగా దేవునియందు విశ్వాసము ముందటి దినములలో నేర్పబడినది - తండ్రి ప్రభావము ద్వారా.

### ద్వితియోపదేశకాండము 32:7 సెలవిచ్చునదేమనగా

పూర్వదినములను జ్ఞాపకము చేసికొనుము తరతరముల సంవత్సరములను తలంచుకొనుము నీ తండ్రిని అడుగుము, అతడు నీకు తెలుపును, నీ పెద్దలను అడుగుము, వారు నీతో చెప్పుదురు.

### కీర్తనలు 44:1 కలుపుతుంది

దేవా, పూర్వకాలమున మా పితరుల దినములలో నీవు చేసిన పనిని గురించి  మేము చెవులారా వినియున్నాము మా పితరులు దానిని మాకు వివరించిరి

### మరియు కీర్తన 78:3-4 ప్రకటించునదేమనగా

మాకు తెలిసిన సంగతులను మా పితరులు మాకు వివరించిన సంగతులను చెప్పెదను.

తరువాయి భాగము 9వ పేజిలో

NEHEMIAH BIBLE COLLEGES,
Chepauk & Santhoshapuram, Velachery Chennai.
Qualification : 10th Standard & above
Rush for admission! Medium :Tamil (Part Time)
Hindi (Residential) (Sponsorship Available)
Diploma in Theology
Recognised by International Christian Leaders & Senior Pastors for the past 55 years
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## MAIN CHURCH PROGRAMMES

| | | |
|---|---|---|
| 1. | Prayer Service | : 24 hours |
| 2. | **ECHO OF HIS CALL** - Monthly Magazines :English, Tamil, Malayalam, Telugu, Hindi, Kannada, Marathi, Gujarati, Bengali, Odiya, Nepali, Assamese, Punjabi, Urdu, Sinhala & Afrikan. | |
| 3. | **BIBLECOR** - Basic Bible Courses (English, Tamil & Hindi) | |
| 4. | Theological Correspondence Courses: English & Tamil | |
| 5. | Nehemiah Bible Colleges (Chepauk, Santhoshapuram & Velachery) | |
| 6. | Great Commission Partners (Network of Pastors) | |
| 7. | Training Programmes – Seminars & Retreats | |
| 8. | Crusades | |
| 9. | Literature Distribution and Follow Up | |
| 10. | Gospel Printing Press | - Publications |
| 11. | St. Paul's Matriculation School - Village English High School | |
| 12. | Sunday Schools (Chepauk) | : 10.30 a.m. Sunday & (Velachery, Balaji Nagar & Santhoshapuram) 3.00 p.m. Sunday |
| 13. | **Early Morning Service** | **: 5.30 a.m. Sunday** |
| 14. | **Preliminy Service** | **: 8.00 a.m. Sunday** |
| 15. | **Tamil Service** | **: 8.30 a.m. Sunday** |
| 16. | **Youth Meeting** | **: 11.00 a.m. Sunday** |
| 17. | **Fellowship Lunch** | **: 1.00 p.m. Sunday** |
| 18. | **Telugu Service** | **: 4.00 p.m. Sunday** |
| 19. | **Hindi Service** | **: 5.00 p.m. Sunday** |
| 20. | **Tamil & English Service** | **: 6.00 p.m. Sunday** |
| 21. | Feedback Time | : 7.30 p.m. Sunday |
| 22. | Women's Prayer | : 5.30 p.m. Wednesday |
| 23. | Men's Prayer | : 7.30 p.m. Friday |
| 24. | Discipleship Meeting | : 6.00 p.m. Saturday |
| 25. | House Meetings | : 6.30 p.m. Tuesday & Thursday |
| 26. | Special Holy Communion | : 6.00 a.m. 1st day of each month |
| 27. | Ministers' Meeting | : 6.00 p.m. First Saturday |
| 28. | Parents' Prayer | : 4.00 p.m. First Sunday |
| 29. | Night Prayer | : 9.30 p.m. Third Friday |
| 30. | Fasting Prayer | : 9:30 a.m. Second Saturday |
| 31. | Holy Communion | : Second Sunday Services |
| 32. | Youth / Kid Prayer | : 10.00 p.m. daily (over phone) |
| 33. | Staff Devotion | : 9.00 a.m. daily |
| 34. | Office | : 9.00 a.m. to 9.00 p.m. (except Sundays) |

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే బైబిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఉచితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

### ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

### పన్ను మినహాయింపు

పేద మరియు అనాథ పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **"ECHO OF HIS CALL EDUCATIONAL TRUST"** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | |
|---|---|
| Account Name | : ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : 1023 2923 805 |
| Bank Name | : STATE BANK OF INDIA |
| Branch | : TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : SBIN 0000249 |
| SWIFT Code | : SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

## చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

**యెహోవాకు కృతజతాస్తుతులు చెల్లించుడి-మనము దీనదశలో ఉనప్పుడు ఆయన మనలను జ్ఞాపకము చేసికొనెను ఆయన కృప నిరంతరముండును.** (కీర్తనలు 136:1,23)

నా పరిచర్య జీవిత ప్రారంభము నుండి, వెంటనే వచ్చు ఫలితములను ఎదురుచూడకుండ ఆయన రాజ్య విస్తరణ కొరకు ఏ సవాళునైనా తీసుకొని దేవుని మహిమపరచడానికి ఎంతవరకైనా వెళ్లడానికి దేవుడు నాకు మనస్సును ఇచ్చాడు. 1976 నుండి 1986 వరకు, నా ప్రభుత్వ కార్యాలయము నుండి సెలవు కొరకు దరఖాస్తు చేసుకొను అలవాటు కలిగియుంటిని మరియు ఆ సమయములో సువార్త టూర్లు ఏర్పాటుచేసి భారతదేశములోని అనేక ప్రాంతములలో చిన్న క్రూసేడుల ద్వారా నా స్వంత ధనముతో సువార్తను ప్రకటించుచుంటిని.

యేసు‌క్రీస్తు సువార్త ద్వార వేలమంది ప్రజల జీవితాలను తాకుటకు సువార్త వినని ప్రజల వద్దకు కనీసము ఒకటి లేక రెండు నెలలు అనేక ప్రదేశములకు నాతో నా ఆత్మీయ స్నేహితులను తీసుకొని పోవడానికి ప్రభువు నాకు సహాయము చేశాడు. అనేకసార్లు, నా ఆర్థిక అవసరముల కొరకు, దేవుని మీద ఆధారపడవలసి ఉంటిని, ఏలయనగా నేను నా కొరకు మరియు నా తోటి వారికొరకు రైలు టికెట్లు, బస్సు టికెట్లు, హోటల్ వసతి కొరకు గదిని బుక్ చేసుకోవలసి యుండెను. దేవుడు నాకు ఆశ్చర్యకరముగా సహాయము చేశాడు.

ఈ పరిచర్య ద్వార, దేవుడు నాకు చెంగల్పెట్ జిల్లా, విల్లుపురమ్ జిల్లా, మధురై జిల్లా, తిరుచ్చి జిల్లా, కన్యాకుమారి జిల్లా, కొడైకెనాల్ జిల్లా, ఊటకముండ్, త్రివేండ్రమ్, పీర్మేడ్, ఇడుక్కి, వండిపెరియార్, విజయవాడ, బెంగళూరు, మైసూర్ మొదలగు జిల్లాలలోని అనేక మారుమూల ప్రదేశములకు వెళ్ళుటకు సహాయము చేశాడు. బస్సులు , రైళ్ళలో ఒక స్థలము నుండి మరొక స్థలమునకు సువార్త కరపత్రికలు మరియు మా సంగీత సాధనములను తీసుకొని వెళ్ళుటలో నేను అనేక రకములైన శారీరక సమస్యలను ఎదుర్కొన్నాను. నా ఆర్థిక ఇబ్బందుల వలన, నేను పరిచర్య కొరకు కావలసిన వాహనము కొరకు ఆలోచన కూడ లేకుండ ఉంటిని. అయితే దేవుడు నా వైఖరిని గమనించుచుండెను మరియు నా సాక్ష్యములను వినుచుండెను.... మీరు చేసిన కార్యమును, మీరు పరిశుద్ధులకు ఉపచారము చేసి యింకను ఉపచారము చేయుచుండుటచేత తన నామమును బట్టి చూపిన ప్రేమను మరచుటకు, దేవుడు అన్యాయస్థుడు కాడు. హెబ్రీ 6:10.

తరువాత నా జతపనివారినందరిని దేవుడు ఆశీర్వదించడాన్ని మరియు ఉన్నత స్థానములకు లేవనెత్తడాన్ని నేను కనుగొన్నాను మరియు నిరంతరము తన ద్రాక్షాతోటలో వారిని బలముగా ఉపయోగించుకొనుచున్నాడు. ఆయన నన్ను కూడ అధునాతన పరికరములతో అనగా, కారు, వ్యానులు మరియు ఆసక్తిపరులైన పనివారితో ఆశీర్వదించాడు మరియు భారతదేశములోని సువార్త వినని ప్రజలకు అధికముగా సువార్తను ప్రకటించడానికి బలపరుస్తునాడు. దేవుడు నన్ను ప్రపంచములోని అనేక దేశాలకు తీసుకొని వెళ్లి మంచి స్నేహితులతో ఆశీర్వదించాడు.

అదే దేవుడు ఇప్పటికిని సజీవముగా ఉన్నాడు. మోసపూరితమైన ఆలోచనలు లేకుండ, ఉన్నత స్థానములను చూడకుండ మరియు వెంటనే వచ్చు ఫలితములను చూడకుండ ఆయనను సేవించుటకు ముందుకు రావడానికి అంగీకారము ఉన్న వారికొరకు ఆయన వెదకుచున్నాడు. నీ ఆహారమును నీళ్లమీద వేయుము, చాలా దినములైన తరువాత అది నీకు కనబడును ప్రసంగి 11:1 ఆయన ఎవరికి అప్పు ఉన్నవాడు కాడు.

వ్యక్తిగతముగా నేను నేర్చుకొన్నదేమనగా, దేవుని రాజ్యము కొరకు ఏమైనా చేయాలని మనము కోరిక కలిగియున్నట్లయితే, మనము దానిని వెంటనే చేయాలి, గాలి మరియు మేఘములను గమనించకుండ చేయాలి. గాలిని గురుతు పట్టువాడు విత్తడు, మేఘములను కనిపెట్టువాడు కోయడు ప్రసంగి 11:4. లోకము మరియు లోక ప్రజలు మీతో నిలుచుదురు.

నేటి దినములలో, మన ప్రజలు వారి ఆరోగ్యమును, ధనమును మరియు తలాంతులను దేవుని రాజ్యమును ముందుకు తీసుకొని పోవడానికి ఉపయోగించుటలో ఇష్టపడటము లేదు. బదులుగా ఉన్నత స్థానములకు లేవనెత్తబడాలని మరియు వెంటనే బహుమానములు రావాలని ఆశిస్తున్నారు. ప్రియమైన స్నేహితులారా, నేను యేసుక్రీస్తు సువార్త మూలముగా నిజముగా ఆశీర్వదించబడ్డాను. ఆయన మిమ్ములను కూడ నిజముగా ఆశీర్వదించగలడు. ప్రస్తుతము యేసుక్రీస్తు కొరకు ఏదైనా చేయటానికి ముందుకు రాగలవా? మీ సిలువను ఎత్తికొని ఆయనను వెంబడించగలవా?? మహిమగల ఆయన సువార్తను ప్రకటించుటకు ఆసక్తి ఉన్న వ్యక్తుల కొరకు దేవుడు వెదకుచున్నాడు- ఏ విధముగానైనను కొందరిని రక్షించుట కొరకు (1 కొరింథీ... 9:22).

మీరు అక్కడ మాటలను చదివినప్పుడు, దేవుడు మీ కొరకు ఒక ప్రత్యేకమైన ప్రణాళిక కలిగియున్నాడని మీరు ఖచ్చితముగా తెలుసుకోవాలి. లోక ధనము, ఆరోగ్యము, సంబంధము మరియు కీర్తి ఒకరోజు నిన్ను మోసము చేస్తాయి. అయితే యేసుక్రీస్తు మిమ్ములను అనాథలనుగా విడువడు. నేడే నిర్ణయమును తీసుకొనుము. గొప్ప బహుమానము మీ కొరకు వేచియున్నది!

************

6వ పేజి తరువాయి భాగము

యెహోవా స్తోత్రార్హ క్రియలను ఆయన బలమును ఆయన చేసిన ఆశ్చర్యకార్యములను దాచకుండ వాటిని వారి పిల్లలకు మేము చెప్పెదము.

ఈ వచనములు చాలా స్పష్టముగా తెలియ-జేయునదేమనగా: పిల్లలు వారి తలిదండ్రులనుండి నేర్చుకుంటారు. తరువాయి తరమువారికి దైవిక విలువలు మరియు ఆత్మసంబంధమైన జ్ఞానమును ప్రతి తండ్రి నేర్పుట అనేది బాధ్యతయై ఉంటున్నది.

దురదృష్టవశాత్తు, ముందటి తరమువారి నుండి అనేక పాపములు మన పిల్లల జీవితములలో వేర్లు పారియున్నాయి. అయితే మనపట్ల దేవుని కోరిక ఏమిటనగా మనము మన పిల్లలకు ఆత్మ సంబంధమైన ఆశీర్వాదమును వారసత్వముగా ఇవ్వాలి అంతేకాని శాపమును కాదు.

బైబిల్ మనకు అనేక ఉదాహరణలను అందిస్తుంది, ప్రత్యేకముగా ఇశ్రాయేలు మరియు యూదా రాజులలో, కుమారులు తమ తండ్రుల యొక్క భక్తి హీనమైన మార్గములను అనుసరించి అర్థములేని జీవితములను జీవించారు. 2వ రాజులు 21:21, మనము ఆమోనును గురించి చదువుతాము, మనష్షే కుమారుడు.

తన పితరుల దేవుడైన యెహోవాను విసర్జించి యెహోవా మార్గమందు నడువక తన తండ్రి ప్రవర్తించినట్లు తానును ప్రవర్తించెను

ఎంతటి విషాదకరము!

మనష్షే గొప్ప రాజైన హిజ్కియా కుమారుడు-దేవుడిని ఆసక్తితో ప్రేమించినవ్యక్తి. అయినప్పటికి మనష్షే జీవితము ఎంతటి బాధాకరము. ఎందుకు అదే భక్తితో పెరగలేకపోయాడు ప్రతి తండ్రికి వచ్చే ప్రాముఖ్యమైన ప్రశ్న ఇది. ఎటువంటి వారసత్వమును మీరు విడిచి-పెట్టుచున్నారు.

1 రాజులు 11:9 నందు మనము ఈ విదముగా చదువుతాము. సొలొమోను ముసలి వయస్సునకు వచ్చినపుడు, అతని భార్యలు ఇతర దేవతల తట్టు అతనిని తిప్పారు, కాబట్టి అతని హృదయము అతని తండ్రియైన్న దావీదు హృదయములాగా పూర్తిగా దేవుని సేవించినది కాదు. లేఖనములన్నిటిలో, మనము అనేక తండ్రులను చూస్తాము, దైవ వారసత్వమును తీసుకొని-రావడములో విఫలత చెందిన వారందరు తమ పిల్లలమీద మరియు తరువాయి తరమువారిమీద నాశన-మును తీసుకొని వచ్చారు. పూర్తి విరుద్ధముగా, ఆసా,



*Solomon wives led him astray after other gods*

యెహోషాపాతు మరియు యోషీయావంటి రాజులు ఉద్దేశపూర్వకముగా వారి తండ్రుల మార్గములను అనుసరించి విశ్వాసము యొక్క నిరంతర వారసత్వ-ములను స్థాపించారు. వారి విధేయత వారి ఇంటివారిని ఆశీర్వదించడము మాత్రమే కాదు ఇరుగు పొరుగు దేశాలకు కూడ సమాధానమును తీసుకొనివచ్చినది.-2వ దినవృ...... 17:10 సెలవిచ్చునదేమనగా,.... యూదా దేశము చుట్టు ఉండు దేశముల రాజ్యములన్నిటి మీదికి యెహోవా భయము వచ్చినందున వారు యెహోషా-పాతుతో యుద్ధము చేయకుండిరి. ఎటువంటి వారసత్వ-మును మనము మన పిల్లలకు మరియు రాబోవు తరమువారికి విడిచి పెట్టుచున్నాము.



*The fear of the LORD fell upon all the kingdoms*

దైవ సేవకులు కూడ ఈ ప్రమాదము నుండి అతీతులు కారు. మోషే, ఏలీ, సమూయేలు మరియు దావీదు-ప్రతి ఒక్కరు గొప్ప దైవ సేవకులు- తండ్రులుగా వారి బాధ్యతల విషయమై ఇబ్బంది పడ్డారు. ఆత్మ-సంబందమైన వారసత్వమును కట్టుటలో మనము ఆసక్తి కలిగియుండవచ్చును, మోషే తన వెనుక యెహోషువాను లేక ఏలీయా ఎలీషాను శిష్యుడిగా కలిగియున్నట్లు, అయితే మనము మన పిల్లలను దేవుని భయము మరియు జ్ఞానములో సమానముగా పెంచుతున్నామా?

తప్పిపోయిన కుమారుడి కథను ఆలో-చించండి. కుమారుడి తిరుగుబాటు మరియు వ్యర్థజీవితములో కూడ, తండ్రియొక్క నిరంతర ప్రేమ ఎప్పటికి మారలేదు. పరలోకపు తండ్రి యొక్క ఈ లక్షణము మనకు జ్ఞాపకము చేయుచున్నదేమనగా దేవుడు మనలను ప్రేమించే, ఓపిక కలిగిన తలిదండ్రులుగా ఉండాలని పిలుస్తున్నాడు, శాశ్వతముగా నిలుచు విశ్వాసముతో నిండిన స్వాస్థ్యమును విడిచిపెట్టాలని పిలుచుచున్నాడు. మనము దేవుని కృపను మరియు భక్తిని మన పిల్లలకు మాదిరిగా చూపించుటకు మనలను బలపరచునుగాక అప్పుడు మన పిల్లలు మరియు వారి పిల్లలు ఆయన మార్గములలో నడుచుదురు.

**********

**URGENT NEED for CHRISTIAN OFFICE**

**1. COMPUTER OPERATORS**

**2. PRINTING PRESS OPERATORS**

**Contact : (+91) 98412 71858, E.mail : sam@echoofhiscall.org**

**NOTICE**

Please store the Mobile Phone numbers (+91) 98410 71858, (+91) 98412 71858 of Pastor S. Sam Selva Raj on your mobile phones. - Editor

"Egmore RMS Patrika Channel" RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**
**దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము**

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

***1. Bank : State Bank of India***

| | |
|---|---|
| Branch | : **Triplicane, Chennai-5** |
| Name | : **S. Sam Selva Raj** |
| A/C No. | : **1023 2934 679** |
| IFSC | : **SBIN 00 00 249** |
| SWIFT CODE | : **SBI NIN BB 455** |

***2. Bank : ICICI Bank***

| | |
|---|---|
| Branch | : **Anna Salai, Chennai-6** |
| Name | : **Echo of His Call** |
| A/C No. | : **6038 0502 2319** |
| IFSC | : **ICIC 000 6038** |

***3. Bank : State Bank of India***

**(This Account is for Tax Exemption for Indians only )**

| | |
|---|---|
| Branch | : **Triplicane, Chennai-5** |
| Name | : **Echo of His Call Educational Trust** |
| A/C No. | : **1023 2923 805** |
| IFSC | : **SBIN 00 00 249** |

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**
*****
**E.mail : sam@echoofhiscall.org**

## ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-** **జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA

PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in

Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.org

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/24-26**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS Patrika Channel"**
on 6th JUNE , 2025
**If un-delivered please return to:**
**ECHO OF HIS CALL (TELUGU)**
**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

***JESUS LOVES YOU!***

**To**

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers**, New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**